# తప్పా?

సనత్

"విద్యా! విద్యా! ఎక్కడున్నావ్?"

చేతులో పుస్తకం పుచ్చుకుని గది లోంచి విద్య వస్తాడు.

"ఏం, కరుణా ఏమిటి పిలిచావు?"

"విద్యా! దయ యేడీ? ఎక్కడికి వెళ్ళాడో నీకేమయినా తెలుసా?"

"నాకు తెలియదు. నువ్వే ఎక్కడికయినా పంపావేమో గుర్తు తెచ్చుకో."

"లేదు, నే నెక్కడికీ పంపలేదు. అసలు సైకిలుందో లేదో చూడు."

"ఇక్కడే ఉంది కరుణా."

"అయితే ఎక్కడి కెళ్ళాడో చూడు విద్యా. గంటకు మించింది కనపడక."

"వాడికోసం వెతికే దేమిటి? వాడేం చిన్న వాడా దారి తప్పేందుకు? ఎక్కడికయినా తిరగబోయినాడేమో. వాడే వస్తాడు."

"కాదు విద్యా నీకు తెలియదు. కొస్త చూడు నాకు గాభరాగా ఉంది వెళ్ళి చూచి పట్టుకరా......పుస్తకం తరువాత చదువుదు గాని మా బాబుగా!"

"ఎందుకు కరుణా అంత భయపడతావు? వాడి కేమయినా భయమా చీకటిపడితే, 22 ఏండ్లు వచ్చినవాణ్ణి చిన్న పిల్లవాడిలా చూస్తావేం! ఏం భయంలేదు, వాడే తిరిగి వస్తాడులే."

"అయ్యో బాబూ నీకు పుణ్యముంటుంది చూచిరా, నీకేం తెలియదు—నా కేమిటోగా ఉంది ఇందాకటినుంచీ...నువ్వు సైకిలు వేసుకొని చూచిరా."

"సినీమాకు వెళ్ళి ఉండవచ్చు. వాడే వస్తాడు కరుణా, పుస్తకం చాలా బాగుండి వదలిపెట్ట బుద్ధి పుట్టటంలేదు."

పుస్తకం చేతిలోంచి లాక్కుని, "అయ్యో ఖర్మమా! నీతో ఎలా వేగేది? చాతకాకుండా ఉంది. అతనిదగ్గర డబ్బేమీలేదు. అంతా నేనే లాక్కున్నా ఖర్చు చేస్తున్నాడని, పోనీ సినీమాకుపోతే నిన్నుతీసు కెళ్ళకుండా వంటరిగా వెళ్ళాడని యెలా అనుకున్నావ్? పో, బాబుగా, త్వరగా తీసుకరావాలి సుమా."

కను చీకటిపడ్డది. చంద్రుడు పడమటినుంచి తన రాకను తెలియపర్చమని చల్లటి కిరణాలను పంపాడు ముందు. ఎదురింటి మేడమీది నుంచి పంకజ మల్లిక్ పాడిన, "ఏకోన్ అజ ఆయా" అనే పాట రేడియోనుంచి వినవస్తోంది. సైకిలు తీసుకొని పెడల్ మీద పెట్టిన కాలు పెట్టినట్లే ఉంచి స్తబ్ధువులా నిలబడిపోతాడు విద్య కరుణకై చూస్తూ—కరుణ గోడకు జేరగిలపడి పాట వింటూ కంటినుంచి రెండశ్రుకణాలు ఎదపై రాలుస్తుంది. పాట పూర్తయింది. గోడ మీదనుంచి ఒక నల్లపిల్లి విద్యదగ్గరగా దూకి పరాకుగా ఉన్న అతనిని త్రుళ్ళిపడ జేస్తుంది. ఆ చప్పుడు విని కరుణ విద్యకై చూచి "ఇంకా నువ్వు పోనేలేదా! త్వరగాపో బాబూ దయయుంచి."

"నువ్వు ఏడుస్తూ——"

"—అవును ఏడుస్తున్నాను. నీ కర్థంకాదు, నువ్వు పోముందు"

విద్య సైకిలెక్కిపోతాడు.

వెర్రి వెన్నెల ఆకాశమంతా వ్యాపించింది. సైట్ క్వీన్ పూల సౌరభాన్ని పిల్ల వాయువులు నలుదిక్కులకు వ్యాపింపజేస్తున్నై—కరుణ నిమ్మదిగా, బరువుగా తన శరీరాన్ని ఈడ్చుకుంటూ తోటలోకిపోయింది. దయకోసం పిచ్చిగా వెదుకుతోంది.

కొద్దిగా మంచు కురుస్తోంది. దయ ఓ యెండిన చెట్టును ఆనుకుని వెన్నెలను చూస్తూ గడ్డి పరక నొకదానిని కొరుకుతూ కూచున్నాడు. కరుణ కాలి చప్పుడు విని వెనక్కి తిరిగి చూచి మళ్ళీ చంద్రుడికై తన దృష్టిని తిప్పాడు. కరుణ దయనుచూచి 'దయా'అని పిలిచి, ఒక వేడి నిట్టూర్పు విడిచి తానుకూడా దగ్గరగా కూర్చుంటూ.

"దయా!......దయా. ఇటు చూడు... నేను కరుణను...ఇందాకటినుంచి యిక్కడే వంటరిగా కూర్చున్నావా! ఇలా తిరుగు. చలి వేయటంలా? మంచు కురుస్తోంది. జబ్బు చేస్తుంది ఇంట్లోకిరా......ఏమి చూస్తున్నావు అటు చంద్రుణ్ణా? చూద్దువుగాని-లే."

దయ కదలడు, మెదకడు. కరుణ దయను

# ఇప్పుడు

# కాగితమును, అట్టను

## కంట్రోలు ధరలకు కొనగలరు

ఇండియా ప్రభుత్వపు ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటువారు కాగితం కంట్రోలు (ఏకోనమే) ఉత్తరువును, కాగితం కంట్రోలు (పంపిణీ) ఉత్తరువును మరొక విషయంలోకూడా తేమలు జరిపిరి. వారుచేసిన ఉత్తరువులు యివి:

1. ఇండియాలో తయారగు అన్నిరకముల కాగితములకున్నూ, అట్టలకున్నూ చెందిన కాగితంధరల కంట్రోలు ఉత్తరువు. 1944 ప్రకారము యిప్పుడు ఇండియాలో ఆ రకములన్నీ తయారుచేయుటకు అనుమతి యియ్యబడినది. స్ట్రాబోర్డు. మిల్‌బోర్డులుమాత్రం మినహాయింపు.
2. ఇండియాలో తయారగు స్ట్రాబోర్డు. మిల్‌బోర్డులకు చెందిన కాగితం కంట్రోలు (అట్టలధరలు) 1944 ఉత్తరువున్నూ.

ప్రజలు వాటిని న్యాయమైన ధరలకు కొనుక్కొనే నిమిత్తం యీ ఉత్తరువులు చెయ్యబడెను.

### ముఖ్యమైన నిబంధనలు ఇవి :

ముఖ్యమైన వరకాలకు మిల్లులవారి ఎఫ్. ఓ. ఆర్. ధరలు నిర్ణయించబడెను. ఈ ధరలపై మాటికి 10 వంతువ టోకుధరలు నిర్ణయించబడెను. షెడ్యూలురకములను ఏ వర్తకుడుగాని ఈ ధరలనుమించి అమ్మరాదు.

కాగితము, అట్ట అమ్మునటువంటి ప్రతి షాపుయజమానియు టోకుధరలయొక్క చిల్లర ధరలయొక్క పట్టికలను ప్రేళ్లాడ కట్టవలయును. అడిగినప్పుడు వాటిని చూపవలయును.

ఈ ఉత్తరువుల ననుసరించి, నిర్ణయమ్మయిన ధరలకంటె ఎక్కువయిచ్చి కాగితముగాని, అట్టగాని కొనుట వర్తకుడుమాత్రమే కాకుండ, కొనినవారుకూడ నేరముచేయుటయేయని జ్ఞాపకముంచుకొనుడు.

షెడ్యూలురకముల పూర్తివివరములు, మిల్లులుయిచ్చే ఎఫ్. ఓ. ఆర్. ధరల వివరములు కాగితం కంట్రోలు ఉత్తరువు 1944, కాగితం కంట్రోలు (అట్టల ధరలు) ఉత్తరువు 1944, వాటిలోయున్నవి. ఈ ప్రతులు మేనేజర్ ఆఫ్ పబ్లికేషన్స్, సివిల్ లైన్స్, ఢిల్లీ, వద్ద దొరకును. లేక, ప్రభుత్వ ప్రచురణలు అమ్ము ఏజంట్లవద్ద దొరకును. ఒక్కొక్క ఉత్తరువువెల 1 అణా.

**యదార్థములు తెలుసుకోండి**
**మీ హక్కులను కోరండి**

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్, న్యూఢిల్లీ, శాఖవారి ప్రకటన

AAA 1214 TG

తనవైపుకు త్రిప్పుకుంటుంది. దయ కన్నీటి బిందువులు రెండు కరుణ చేతిమీద పడ్డాయి.

“దయా ఇటుచూడు! అయ్యో పిచ్చి నాయినా!! ఎందుకు కన్నీరు పెట్టుకుంటావు? ఎవరయినా చూస్తే నవ్విపోతారు. ఇందాకటినుంచి చేస్తున్న ఘనకార్యం ఇదా? అరే! చొక్కా అంతా తడుపుకున్నావు. ఛా. ఊరుకో” అని తల నిమురుతూ కన్నీరు తుడువబోతుంది. దయ తన ముఖాన్ని రెండుచేతులతో కప్పుకుని ఆమె ఒడిలో ముఖాన్ని దాచుకుని వెక్కి వెక్కి ఏడవ మొదలు పెడతాడు. కరుణ దయ వీపు నిమురుతూ.

“ఇంత మాత్రానికి యింతగా దుఃఖించాలా? ఎందుకు? నువ్వింతగా బేలవయిపోతావని ఊహించియుంటే అలా అనేదాన్నే కాదు. పోనీ నీవేమంత తప్పుచేశావని అంతగా బాధ పడతావు. నేను అసహ్యించుకోలేదే, నీ మీద నువ్వే నేర మారోపించుకోటానికి. నేను కాస్త పెదిమలు బిగించేటప్పటికి భయపడి పోయినావా? అసలు అప్రయత్నంగా జరిగిననానికి ఎందుకింత విచారపడటం? పోనీ ఇదంతా దేనికి నన్ను ముద్దు పెట్టుకున్నప్పుడు ఫీల్ అయినావా?— నేను పండ్లు బిగించిన తరువాత ఫీల్ అయినావు కాని, నేనట్లా అని ఉండకపోతే యెంత శుష్కంగా ఉండేదో తెలుసా? లే. ఇలా చూడు, ఇంకా ఏడుపు మానలా.”

అతని తలను రెండు చేతులతో పైకెత్తి తన పైటికొంగుతో కన్నీరుతుడుస్తూ—

“దయా, దయా ఇటుచూడు. ఎందుకు ఇంతగా కష్టపడుతున్నావు? తప్పు చేశావేమోననేగా?”

దయ బొంగురుగా “అవును తప్పు చేయలా మరి? నీకు తెలియకుండా నీకు ఇష్టమవునో లేదో తెలుసుకోకుండా ముద్దు పెట్టుకోటం— మరొకరి వ్యక్తిపైన నిన్ను—తప్పుకాదూ?”

“తప్పని ఎవరన్నారు. నేనేనా ఇతరుల సొమ్మును! నాకు నామీద, నాకోరికలమీద అధికారంలేదూ? నువ్వు ఇంతగా ఆలోచించావు స్త్రీకికూడా వ్యక్తిత్వం ఉన్నదని ఒప్పుకున్నావు. కాని అందరూ ఇంతగా ఆలోచిస్తున్నారా?

భార్య నిజానికి తన అన్నతోనో, చిన్ననాటి స్నేహితులతోనో, ఇవన్నీ కాక భర్తతో పని ఉండి వచ్చిన ఆయనకు సమాధానం చెప్పుతున్నప్పుడు చూచిన ఒకవ్యక్తి చెప్పటంవల్ల లోపల కోపాగ్నిని పెంచుతూ అవకాశం వచ్చినప్పుడు కక్కుతాడు. ఇది వీళ్ళలో ఉండే నీతి. తమ భార్యల్ని బానిసలుగా చూడటమంటే దేశానికి స్వాతంత్ర్యం అక్కరలేదనుకోవటం, అను మాటను ఊహించలేరు.

“సరే ఇదంతా దేనికి, నలభై ఏండ్లు వచ్చిన మా మామయ్య నాముద్దు చెల్లించమంటూ ఓ ప్రక్కన అసహ్యించుకుంటున్నా, తిడుతున్నా వీలు చిక్కింది కదా అని నన్ను ఒంటరిగా పట్టుకుని ముద్దు పెట్టుకున్న దానికంటె పాపమా? ఇంట్లో భార్యను కొడుతూ తిడుతూఉండే మా బావగారు మా ఇంటికివచ్చి కళ్ళతో ఉద్రేకాన్ని చూపిన దానికంటె పాపమా? ఏది పాపం? పుస్తకాల్లో చెప్పే పుణ్యం పుణ్యం కాదు, పాపం పాపం కాదు. పుణ్యపాపాలు నిర్ణయించుకోటానికి ప్రతివ్యక్తికీ అధికారం ఉండాలంటాను. అంత మాత్రాన స్వార్థంతో నిశ్చయించుకోమని కాదు నా ఉద్దేశ్యం. నీ స్వార్థంవల్ల, ఇతరులకు హానికలుగనంతవరకూ నీ స్వార్థం మంచిదే. దయా ఏమిటి అలా చూస్తున్నావు? ఏమిటి ఇలా మాట్లాడుతోందనేనా?”

“కాదు కరుణా ఈ వయస్సులో నీవు ఇలా మాటాడుతుంటే నాకు—”

“—ఆశ్చర్యంగా ఉంది కాదు! అదే మరి సృష్టివైచిత్ర్యం. స్త్రీ పదహారుఏండ్లు వచ్చేటప్పటికి సంసారంలోపడి అతి త్వరగా అనుభవాన్ని సంపాదిస్తుంది.” ఇంతలో దూరాన్నుంచి పిల్లల ఏడుపు వినపడుతుంది—

“దయా! దయా! మరిచిపోయినాను బాబు సంగతి. పాపం ఆకలయి ఏడుస్తున్నట్లున్నాడు. లే పోదాం” అంటూ కన్నీరు కారుస్తుంది.

“కరుణా నువ్వు పో. నేనిప్పుడే రాను.”

“దయా ఎందుకు, బాబుమీద అసూయా?” అంటూ నిలబడిపోతుంది ఎటు పాలుపోక.

“కరుణా, అసూయకాదు. నన్ను నమ్మవూ, నువ్వు చెప్పిన పాఠాన్ని మననం చేసుకుంటూ ఈ చెట్టుక్రింద కూర్చుని, చంద్రుడికై చూస్తూంటా నువ్వు వెళ్ళు కరుణా.”